


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






## ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం











భానుపురి /సూర్యాపేట కల్చరల్

పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అత్యంత వైభవోపేతమైన ఉత్సవాలలో ఒకటి. భక్తి, ఐకమత్యం, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించే ఈ మహోత్సవం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యా క్రమం లో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని జగన్నాథ స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. ఈ పవిత్ర రథయాత్ర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది దంపతులతో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోనీ గీతా మందిరము నుండి ప్రారంభమైన ఈ శోభా యాత్ర పట్టణంలోని పాత బస్టాండ్ , పొట్టి శ్రీరాములు సెంటర్ ,వాణిజ్య భవన్, బస్టాండ్ మీదుగా రథ యాత్రలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భ ంగా జగన్నాథ స్వామివారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని వారు ఆకాంక్షించారు. సందర్భంగా పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో త్రిదండి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు ఊరుకోం

**-సూర్యపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్..**

భానుపురి /సూర్యాపేట టౌన్



ఇటీవల సరూర్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామ సదస్సులో పలువురు పెయిడ్ ఆర్టిస్టులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల సూర్యపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మండిపడ్డారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో టూ టౌన్ ఎస్ఐ గోపికృష్ణ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించి ఉద్యోగాలు ఇవ్వకుండా నేడు నిరుద్యోగ యువతను అబద్ధపు ప్రచారాలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వారి హయాంలో నోటిఫికేషన్లను ఇచ్చి పేపర్లను లీక్ చేసిన చరిత్రను యువత మర్చిపోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 531 గ్రూప్ వన్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా దానిని కూడా ఆపేందుకు ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ రెండున్నర సంవత్సర కాలంలో 70 వేల ఉద్యోగాలు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని తెలియజేశారు.దీంతో కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో నిరుద్యోగులను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాన్ని యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి ,అసెంబ్లీ అధ్యక్షుడు జావిద్ బెగ్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బలవంతుల వినయ్ కుమార్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చింత సుధీర్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు సాయి గౌడ్,దంగూల శివ,కృష్ణ, గోపి, రమేష్ రెడ్డి,సాయి,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత దేవాలయంలో వారాహి మాత పూజలు









భానుపురి/సూర్యాపేట టౌన్

ఆషాడమాసా న్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోష మాత దేవాలయంలో సోమవారం వారాహి నవరాత్రి ఉత్సవాల లో భాగం గా 6 వ రోజు బంధన వారాహి గా అమ్మవారు పూజలు అందుకున్నది.దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వారాహి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు. వారాహిమత గొప్పదనాన్ని భక్తుల వివరించారు. శ్రీ చక్ర కుంకుమార్చన, పసుపు చామంతి పూల తో అర్చనను నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాష్ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, దేవర్శెట్టి సోమయ్య , వందనపు వెంకటేశ్వర్లు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం భక్తులు ఖమ్మం పాటి రేణుబాబు,గజ్జి నవీన్, నీలిమ,తాళ్లపల్లి సత్యనారా యణ నంద్యాల స్వాతి, వరలక్ష్మి, ముత్యాలమ్మ, నీరజ, శ్రీదేవి , విద్య,శివ పార్వతి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఖాసీంపేటలో ఘనంగా బేతెస్ద మినిస్ట్రీస్ 19 వ వార్షికోత్సవం

భానుపురి /సూర్యాపేట రూరల్

ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ 19 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ ( హెప్సిబా ) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ డా. అబ్రాహాము జార్జి వెన్మాని – (కేరళ) పాల్గొని దేవుని వాక్యాన్ని బోదించగా పాస్టర్ వై. యేసురత్నం నల్గొండ తర్జుమా చేశారు.అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. పాస్టర్స్ కు శాలువా మెమోంటో తో సత్కరించారు. బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ ఎన్నో శ్రమల మధ్యలో ఏ న్నో అద్భుతాలు చేసి దేవుడు ఈ 19 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తు దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నాము అనీ అన్నారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు బిషప్ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్, రెవ. ఏర్పుల క్రీస్థోఫర్, పాస్టర్ యం. రూబెన్, టి. కిరణ్ బాబు, పాస్టర్ కొండేటి లాజర్, యం. క్రీస్థోఫర్,పాతకోటి దేవదానం, స్థల దాతలు పాస్టర్ సిరపంగి జార్జి, సిరపంగి ప్రకాశం బోనగిరి స్టిఫెన్, కొమ్ము హోసన్నా తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట లో జరిగిన జగన్నాథ రథం యాత్రలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది దంపతులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు











## ఆకారపు సుదర్శన్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

ఆకారపు సుదర్శన్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యు నారాయణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆకారపు సుదర్శన్ విగ్రహానికి ఆయన కుమారుడు, తుంగతుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆకారపు రమేష్ కుమార్ తో కలిసి 16వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత కుటుంబంలో జన్మించిన ఆకారపు సుదర్శన్ తన సేవా తత్పరత, ప్రజా సంక్షేమ దృక్పథంతో విశిష్ట గుర్తింపు పొందారని కొనియాడారు. మారుమూల ప్రాంతం నుంచి ఎదిగి ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన చొరవ నేటికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆకారపు సుదర్శన్ తొలుత సోషలిస్టు భావజాలంతో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని, అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో పనిచేశారని, తర్వాత తెలుగుదేశం పార్టీ తరఫున 1989, 1994 ఎన్నికల్లో సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారని గుర్తు చేశారు. 1997 నుంచి 1999 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ఛైర్మన్‌గా, 2002 నుంచి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా సేవలందిస్తూ పలు పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేసిన నాయకులు ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోతారన్నారు. ఈ



కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి నాతల రాంరెడ్డి, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వెంకన్న, సూర్యాపేట రూరల్ అధ్యక్షుడు నకిరేకంటి ఉపేందర్, పెను పహాడ్ మండలం పార్టీ అధ్యక్షుడు శెట్టిపల్లి సైదులు, గోవింద చారి, కృష్ణ, ఏర్పుల లింగయ్య, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

భానుపురి/ సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఫోటోగ్రఫీ అద్భుతమైన వృత్తి

భానుపురి/సూర్యాపేట టౌన్



ఫోటోగ్రఫీ అద్భుతమైన వృత్తి అని వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని మాజీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మణి డెంటల్ హాస్పిటల్ సమీపంలో నిర్వాహకులు దేవేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా డిజిటల్ స్టూడియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫోటో అండ్ వీడియోగ్రఫీ సేవలు అందించాలని అన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారుతున్న ట్రెండ్ కు అనుగుణంగా సేవలు అందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు తీకుట్ల లాలు, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, కోశాధికారి రాపర్తి మహేష్, నాయకులు నజీర్, రవి, సందీప్, నందు, శేఖర్, మధు, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





-ఏప్రజావాణి దరఖాస్తులు 106

-అదనపు కలెక్టర్ బి హరిసింగ్ .....

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ బి హరిసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 68 దరఖాస్తులు, డీపీఓ 4, డిడబ్ల్యుఓ 4, డి ఆర్ డి ఓ 3, డి ఇ ఓ 3, మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 106 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి డిఆర్ఓ ప్రేమ్ రాజ్ అధికారులు తదితరులు హాజరైనారు

## వస్త్రం తండా ప్రజలకు పునరావాసం కల్పించండి

-జనవాసాలకు దూరంగా ఫార్మాను తరలించాలి..

-తండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ ఫార్మా.....

-సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్..

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



కోహెన్స్ (సువెన్ ) ఫార్మ నుంచి వచ్చే విషవాయువులతో వస్త్రం తండా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వారికి వెంటనే పునరావాసం కల్పించి వారిని ఆదుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కి వస్త్రం తండా ప్రజలతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా నుంచి వచ్చే నీరును విడుదల చేయటం వల్ల భూగర్భ జలాలని కలుషితమైన నీరు తాగటం వల్ల పిల్లలు పెద్దలు మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా ఫార్మా కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యంగా వహిస్తున్నారని కలెక్టర్ ఫార్మా కంపెనీపై, యజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు సేవ్య, అశోక్, తారా సింగ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

భానుపురి /సూర్యాపేట టౌన్



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యం శిబిరం అభినందనీయం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 47వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా ని ప్రత్యేకంగా అభినందించారు. నేత్ర పరీక్షలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, 40 సంవత్సరాలు దాటిన వారు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు పలువురు నాయకులు

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

-సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్

భానుపురి/సూర్యాపేట టౌన్




సోమవారం సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు.